నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
మంగళవారం
11 ఫిబ్రవరి
2025
పేజీలు 8
గుంటూరు
పల్నాడు




# ఇంతకీ ఆయన చెప్పిందేంటి..!!

రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికరమైన పరిణామాలు జరుగుతున్నాయి. రాష్ట్రంలో. తెదేపా, జనసేన, బిజెపి కూటమి ఏర్పడింది. ఈ పరిస్థితిలో ఉన్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడంతో పాటు తమ బలాబలాలను పెంచుకునేందుకు ఈ మూడు పార్టీ నాయకులు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నట్టు తెలుస్తుంది. ఇదిలా ఉండగా రాష్ట్ర ఐటీ , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గత రెండు రోజుల క్రితం ఢిల్లీలో రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ కలిసినట్లు తెలిసింది. ఈ మూడు పార్టీలు కలిసి కూటమిగా ఏర్పడి తెదేపా పరిపాలన సాగిస్తున్న తీరుపై లోటు , పాట్లు తో పాటు, కొత్త సూచనలు చేస్తూ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ లోకేష్ కు ప్రస్తుతమున్న పరిస్థితులపై కీలకమైన గ్రౌండ్ రిపోర్ట్ ను. విశ దీకరించినట్లు తెలుస్తోంది. దీనిని బట్టి గ్రౌండ్ లెవెల్ లో ఎవరికి వారే పార్టీ బలాలను పెంచుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకు తగిన విధంగా వ్యూహాలను కూడా అమలు చేసుకుంటున్నా రు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు తెదేపాకు వ్యూహాలు, సూచనలు అందించిన ప్రశాంతి కిషోర్ ఇప్పుడున్న పరిస్థితులను క్షుణ్ణంగా మంత్రి లోకేష్ కు వివరించినట్లు చెబుతున్నారు. ప్రశాంతి కిషోర్ వెల్లడించిన గ్రౌండ్ రిపోర్ట్ లో ఏముంది? అనే విషయం మంత్రి లోకేష్ తప్ప ఏ విషయము బయటకు పొక్కలేది.

– గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

- ప్రశాంత్ కిషోర్ గ్రౌండ్‌పై సర్వత్రా చర్చ
- పలు అంశాలపై గంటపాటు చర్చ
- గ్రౌండ్ రిపోర్ట్ వెల్లడించిన వ్యూహకర్త!
- పాలన, ప్రజాభిప్రాయంపై లోకేష్‌కు వివరించిన ప్రశాంతి కిషోర్

ఏపీ రాజకీయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. బీజేపీ, జనసేన కూటమిలో భాగస్వాములుగా ఉంటూనే సొంతంగా బలం పెంచుకోవటం పైన కొత్త వ్యూహాలు అమలు చేస్తున్నాయి. తాము బలోపేతం అయ్యేందుకు ప్రస్తుత సమయమే సరైనదిగా బీజేపీ, జనసేన భావిస్తున్నాయి. ఈ సమయంలోనే మంత్రి లోకేష్ ఢిల్లీ పర్యటనలో ప్రశాంత్ కిశోర్ తో భేటీ అయ్యారు. ఎన్నికల ముందు టీడీపీకి వ్యూహాలు.. సూచనలు అందించిన ప్రశాంత్ కిశోర్ ఇప్పుడు ఏపీలో పరిస్థితుల పైన ఇచ్చిన గ్రౌండ్ రిపోర్ట్ లో కీలక అంశాలను ప్రస్తావించినట్లు సమాచారం. ఇదిలా ఉండగా ఏపీలో కూటమి ప్రభుత్వ పనితీరుపై ఏపీలో ప్రజలు ఏమనుకుంటున్నారో కూడా ప్రశాంతి కిషోర్ లోకేష్‌కు వివరించినట్లు తెలుస్తోంది. అయితే తెదేపా, జనసేన, బిజెపి కూటమినేతల మధ్య పలుచోట్ల సమన్వయం లోపించిన విషయాన్ని కూడా ప్రశాంత్ కిషోర్ వివరించారని **మిగతా 3వ పేజీలో**



## లంచం తీసుకుంటూ పట్టుబడిన చిలకలూరిపేట ఎంఈఓ

### చిలకలూరిపేట ఎంఈఓ లక్ష్మీబాయి నివాసంపై ఏసీబి దాడి

**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయుడు చల్లా వెంకట శ్రీనివాస రావు పిర్యాదు మేరకు సోమవారం దాడి చేసిన ఏసిబి అధకారులు.పీ ఎఫ్ డబ్బులు ఫైల్ ట్రెజరీ కి పంపడానికి 30 వేలు డిమాండ్ చేసిన ఎంఈ ఓడబ్బులు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఎసీబి అధికారులు. మధ్యవర్తి మాజేటి వెంకట శ్రీనివాస్ రావు చేత డబ్బులు డిమాండ్ చేసిన ఎంఈఓ లక్ష్మి, ఇద్దరినీ పట్టుకున్న గుంటూరు ఏసీబీ అధికారులు.

## ప్రమాదాలకు విచారణ పక్కాగా ఉండాలి

### పల్నాడు జిల్లా కలెక్టర్ ఆదేశం

నరసరావుపేట, మేజర్ న్యూస్

పల్నాడు జిల్లాలో సోమవారం కలెక్టరేట్లో "డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ" సమావేశం జరిగింది. కమిటీ చైర్మన్, డిస్ట్రిక్ట్ కలెక్టర్ పి.అరుణ్‌బాబు యాక్సిడెంట్స్ డేటాను పరిశీలించి ప్రమాదల నివారణకు పలు సూచనలు చేశారు. గుర్తించిన బ్లాక్ స్పాట్లలో సంబంధిత డిపార్ట్మెంట్ అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సంబంధిత శాఖలైనటువంటి పోలీస్, రవాణా, ఆర్ అండ్ బి నేషనల్ హైవేస్ మరియు ఆరోగ్య శాఖలు సమన్వయం తో పనిచేయాలని ఆయన కోరారు. 2– వీలర్స్ నడిపేవారు ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నారని , ఫోన్ మాట్లాడుతు డ్రైవ్ చేసేవారి పట్ల కటినంగా వ్యవహరించాలని, 2 వీలర్స్ నడిపే వారు హెల్మెట్ దరించేల చూడాలని పోలీస్ మరియు రవాణా శాఖలను






కలెక్టర్ ఆదేశిం చారు. రొంపిచర్ల వద్ద ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఎన్ఏఎం హైవేపై ఫ్లైఓవర్ నిర్మాణానికి అవకాశాలను పరిశీలిం చాలని ఇంజినీరింగ్ అధికారులను కలెక్టర్ కొరారు. ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతు యూ టర్న్ దగ్గర సైన్ బోర్డులు రేడియం స్టిక్కర్లు పెట్టాలి అన్నారు. అనంతరం నోడల్ అధికారి ఈ.. టి ఏ ఆర్ యాప్ పైన అవగాహన కల్పించారు..రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం పైన నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థు లకు బహుమతులు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ శ్రీనివాసరావు, జిల్లా రవాణా శాఖ అధికారి, ఆర్ & బి ఇ.ఇ రాజ నాయిక్, ఆర్టీసీ ఆర్ ఎం. శ్రీనివాసరావు, ఎన్ హెచ్ ఎం అధికారులు రోడ్ సేఫ్టీ ఎన్జీవో దుర్గ పద్మజ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులుగా నియమితులైన కరుణ




**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఉమ్మడి కృష్ణా – గుంటూరు జిల్లా పట్టభద్రుల శాసన మండలి నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులుగా నియమితులైన వి. కరుణ, సోమవారం మధ్యాహ్నం కలక్టరేట్‌ను సందర్శించారు. రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ ఎన్నికల పరిశీలకుల వారికి పుష్పగుచ్ఛం అందించి నామినేషన్ల స్వీకరణ, పట్టభద్రుల శాసన మండలి ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై ఈ సందర్భంగా వివరించారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం : డాక్టర్ ప్రసాదరావు



**మాచవరం, మేజర్ న్యూస్ :** ఆరోగ్యమే మహాభాగ్యమని మాచవరం పిహెచ్సి వైద్యులు డాక్టర్ ప్రసాద్ రావు అన్నారు. ఎంపీడీవో డి వెంగళరావు మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాల అంగనవాడి సెంటర్లో ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరిగిందని ఆయన అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా స్థానిక హైస్కూల్‌ల్లో ఇంచార్జి ఎంపీడీవో డి.వెంగళరావు, ఎంఈఓ 2 డి. శ్రీధర్, మండల వైద్యాధికారులు డాక్టర్ ప్రసాదరావు, డాక్టర్ అన్వేష్, అడ్మినిస్ట్రేషన్ అధికారి ఎన్.వి.ఎల్.వి.ప్రసాద్, హైస్కూల్ హెడ్ మాస్టర్ కె.సురేష్, సి.హెచ్.ఓ సీతారత్నం ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. ఈరోజు ఆల్బెండాజోల్ టాబ్లెట్ తీసుకొని విద్యార్థులకు ఫిబ్రవరి 17న న మరల ఇస్తారు అని ఎంపీడీవో డి వెంగళరావు తెలియజేయడం జరిగింది.

## డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పరిశీలన



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** పసుమర్రు గ్రామములోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని జనసేనపార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్ పరిశీలించారు. ఆహార నాణ్యతను, ఎంత విద్యార్థులకు పెడుతున్నారో తనిఖీ చేశారు. విద్యార్థుల నుండి అభిప్రాయాలను రాజారమేష్ అడిగి తెలుసు కున్నారు. ప్రజలు నమ్మకంతో కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారని,స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో అన్ని విషయాలలో ప్రజలకు సంతృప్తి పరిపాలనను అందిస్తున్నామని, ఎవరైనా అవినీతికి పాల్పడిన వారిపై శాఖా పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని రాజారమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు మండలనేని చరణ్ తేజ, మండల, పట్టణ అధ్యక్షులు పఠాన్ ఖాదర్ భాషా, షేక్ మునీర్ హస్సన్, రాజేష్ నాయక్, అయ్యప్ప స్వామి, వెంకటప్పయ్య మరియు జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ముత్యాలంపాడులో భూముల రీసర్వే



**మాచర్ల మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా మాచర్ల మండలంలో రాష్ట్ర ప్రభుత్వ నూతనంగా ప్రవేశపెట్టిన భూముల రీ సర్వేలో భాగంగా ముత్యాలంపాడు గ్రామంలో రీసర్వే పనులు మొదలు పెట్టినట్లు మాచర్ల తహశీల్దార్ కిరణ్ కుమార్ చెప్పారు. పట్టా భూములకు రైతులకు నోటీసు ఇచ్చి వారి భూములు కొలతలు వేయడం జరుగుతుందన్నారు. ప్రతి రైతు ఈ రీ సర్వేలో పాల్గొని విజయవంతం చేయాలని తహసిల్దార్ కిరణ్ కుమార్ కోరారు.

# కూటమి పని తీరుకు గీటురాయి ఎమ్మెల్సీ ఎన్నికలు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక**
**సూర్య బ్యూరో**



- ఆలపాటిని గెలిపిద్దాం
- పట్టభద్రులకు ఓటింగ్ పై అవగాహన కల్పించండి
- నూరు శాతం పోలింగ్ నమోదు కావాలి
- ఎమ్మెల్సీ ఎన్నికల విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే నసీర్

ఎమ్మెల్సీ ఎన్నికలు కూటమి ప్రభుత్వ పనితీరుకు గీటురాయి అని, మాజీ మంత్రి ఆలపాటి రాజాను అధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ పిలుపునిచ్చారు. సోమవారం గుంటూరు తూర్పు ఎమ్మెల్యే కార్యాలయంలో క్లస్టర్ ఇన్చార్జులు, అబ్జర్వర్లు బీఎల్వోలతో ఎమ్మెల్సీ ఎన్నికలపై విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో నిబద్ధత, చిత్తశుద్ధి కలిగిన ఆలపాటి రాజాకు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించుకోవాలని పట్టభద్రులను కోరారు. సీఎం చంద్రబాబు నాయుడు 1994 ఎన్నికల్లో 2020 విజన్‌ను ప్రకటించి హైదరాబార్ లో హైటెక్ సిటీకి నాంది పలికారని, మళ్లీ స్వర్ణాంధ్ర 2047 విజన్ ద్వారా ఉజ్వల భవితకు బాటలు వేస్తున్నారని తెలిపారు. ఈ విజన్ నిరుద్యోగుల భవితకు గొప్ప దిక్సూచిగా మారుతుందని ఆయన చెప్పారు. ఇప్పటికే రాష్ట్రంలో పెట్టుబడుల వరద ప్రవహిస్తోందని, రానున్న రోజుల్లో 20 లక్షల ఉద్యోగాల కల్పన ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. గుంటూరు జిల్లా అభివృద్ధిపై పూర్తి అవగాహన ఉన్న ఆలపాటి రాజా గెలుపు ఈ ప్రాంత అభివృద్ధికి మలుపుగా మారుతుందని పేర్కొన్నారు. గుంటూరు జిల్లాలో పట్టభద్రులను పోలింగ్ బూత్ వరకు నడిపించే బాధ్యత కూటమి కార్యకర్తలదేనని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరినీ ఎన్నికలో భాగస్వామ్యం చేయాలని సూచించారు. గత సార్వత్రిక ఎన్నికల్లో కూటమి శ్రేణులు ఎంత కసితో పని చేశారో .. ఎమ్మెల్సీ ఎన్నికలనూ అదే స్థాయిలో సీరియస్ గా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గుంటూరు తూర్పు నియోజకవర్గ అబ్జర్వర్ రాఘవేంద్రరావు, క్లస్టర్లు, వార్డు ప్రెసిడెంట్లు,టీడీపీ ముఖ్య నాయకులు, పాల్గొన్నారు.

# జాతీయస్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్సీ జంగా





- సేద్య విభాగంలో మొదటి స్థానం వేటపాలెం ఎడ్లు
- ఎమ్మెల్సీ, టిటిడి పాలకమండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి

**మాచవరం మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం మాచవరం మండలం మొర్జంపాడు గ్రామంలో వేంచేస్తున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి 69వ కళ్యాణ మహోత్సవ సందర్భంగా జాతీయ స్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు సోమవారం ఎమ్మెల్సీ, టీటీడీ పాలక మండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్నాడు ప్రాంతంలోనే మొర్జంపాడు తిరునాళ్లకు ఒక ప్రత్యేకత ఉందని ఆయన అన్నారు. తెలుగు రాష్ట్రాల ప్రజలు శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవానికి వేలాది సంఖ్యలో హాజరై తిరుణాల జరుపుకున్నారని ఆయన అన్నారు. శ్రీ లక్ష్మీనరసింహ సేవా సంఘం కలిసి ఎడ్లబల ప్రదర్శన, ఎడ్ల జత తెచ్చిన రైతులకు ఉచిత భోజనం, అన్ని వసతులు కల్పించడం జరిగిందని ఆయన అన్నారు. పల్నాడు జిల్లా తెలుగు రైతు ఉపాధ్యక్షులు దున్నా చెన్నయ్య చౌదరి ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తిని దుశ్యాలవాలతో కప్పి మెమొంటును అందజేశారు. శ్రీ లక్ష్మీనరసింహ సేవా సంఘం కమిటీ సభ్యులు జంగా కృష్ణమూర్తిని దృశ్యాలవలతో సన్మానించారు.

**సేద్య విభాగంలో...**

బాపట్ల జిల్లా చుండూరు మండలం వేటపాలెం గ్రామానికి చెందిన అత్తోట శిరీష చౌదరి ఎడ్ల జత 49:35.6 అడుగుల దూరాన్ని లాగి మొదటి స్థానం 50,000 కైవసం చేసుకున్నారు. బాపట్ల జిల్లా సంతమాగులూరు మండలం సంతమాగులూరు గ్రామానికి చెందిన వజ్రాల తేజశ్రీ రెడ్డి ఎడ్ల జత 48 0 0 అడుగుల దూరాన్ని లాగి ద్వితీయ స్థానం 40 వేల రూపాయలు కైవసం చేసుకున్నారు. గుంటూరు జిల్లా పెదకాకాని మండలం కొప్పురావూరు గ్రామానికి చెందిన తోట శ్రీనివాసరావు ఎడ్ల చత 47 54.9 అడుగుల దూరాన్ని లాగి తృతీయ స్థానం 30,000 కైవసం చేసుకున్నారు. గుంటూరు జిల్లా పత్తిపాడు మండలం పెద్ద గొట్టిపాడు గ్రామానికి చెందిన గరికపాటి లక్ష్మయ్య చౌదరి ఎడ్ల జత 4400 అడుగుల దూరాన్ని లాగి నాలుగో స్థానం20,000 కైవసం చేసుకున్నారు. పల్నాడు జిల్లా క్రోసూరు మండలం ఊయందన గ్రామానికి చెందిన సంపటం వీరబ్రహ్మం నాయుడు ఎడ్ల జత 43 0 2.3 అడుగుల దూరాన్ని లాగి 5వ స్థానం 15 వేల రూపాయలు కావాల్సింది చేసుకున్నారు. కృష్ణాజిల్లా గన్నవరం మండలం తెంపల్లి గ్రామానికి చెందిన కొలుసు శ్రీనివాసరావు యాదవ్ వెంకటేశ్వరావు యాదవ్ ఎడ్ల జత 4200 దూరాన్ని లాగి ఆరవ స్థానం పదివేల రూపాయలు కైవసం చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రం కోదాడ మండలం కోదాడ గ్రామానికి చెందిన జక్కుల సహస్ర యాదవ్ డాక్టర్ హుస్సేన్ ఎడ్ల జత 4068.1 అడుగుల దూరాన్ని లాగి ఏడో స్థానాన్ని ఎనిమిది వేల రూపాయలు కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమములో టిడిపి మండల కన్వీనర్ బడి గుంచల వెంకటేశ్వర్లు, గడిపూడి సైదయ్య, గుర్రం రామారావు, గడిపూడి శ్రీకాంత్, చందాలపు శివ, నరసింహారావు, ముంగి నాగాంజనేయులు, నెంబర్ కోటయ్య, నరేంద్ర, రాంబాబు, మహా కూటమి నాయకులు తదితరలు పాల్గొన్నారు.

# విడుదల రజిని, గోపిలపై కేసు నమోదు చేయండి : నవతరం పార్టీ అధ్యక్షుడు ఫిర్యాదు




**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** నవతరం పార్టీ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం ఇంటిపైన దాడి, హత్యయత్నం కేసులో మాజీ మంత్రి విడదల రజని,ఆమె మరిది విడదల గోపి కారకులని వారిని 2022లో జరిగిన కేసుల్లో ముద్దాయిలుగా చేర్చాలని కోరుతూ నవతరం పార్టీ జాతీయ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం 10-02-2025 సోమవారం మధ్యాహ్నం 12:30 సమయంలో పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ని కలసి వ్రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. 15-04-2022 న జరిగిన దాడిలో విడదల రజిని ఆమె మరుదులు గోపి,రాము ప్రముఖపాత్ర పోషించారని, ఆ సంఘటన వలన పక్షవాతం వచ్చి తన తల్లి రావు చంద్రవతి చనిపోయారని,ఇప్పటికి 100 మంది నిందితులుంటే ఒక్కరిని కూడా పోలీసులు అరెస్ట్ చేయకపోవడం దారుణంగా ఉందని ఎస్పీకి రావు సుబ్రహ్మణ్యం వివరించారు. రౌడీ ఇజం, గూండా ఇజం చేసిన వాళ్లపై చర్యలు తీసుకోకపోవడం దారుణం అన్నారు. నవతరం పార్టీ అధ్యక్షుడుగా ఉన్న నాకే రక్షణ లేకపోతే సామాన్యులకు ఎలా రక్షణ ఉంటుంది అన్నారు. అధికారం అడ్డుపెట్టుకొని రజని చిలకలూరిపేట నియోజకవర్గంలో గూండా రాజ్యం నడిపారని తెలిపారు. 2022 ముందు కూడా విడదల రజని,విడదల గోపి అనుచరులు అర్ధరాత్రి వచ్చి చంపేందుకు ప్రయత్నం చేసారని ఆకేసు కూడా అధికారం అడ్డుపెట్టుకొని అప్పటి మంత్రి రజని నిందితులను కాపాడారని ఎస్పీకి వివరించారు. పూర్తి స్థాయిలో దర్యాప్తు జరిపి దాడి కారకులు అయిన విడదల రజని ఆమె కుటుంబ సభ్యులు కొందరు, ఆమె అనుచరులు మొత్తం పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రావు సుబ్రహ్మణ్యం ఎస్పీకి విన్నవించారు. ఎస్పీ సమగ్ర దర్యాప్తు జరిపి తగిన చర్యలు తీసుకుంటామని రావుసుబ్రహ్మణ్యంకి హామీ ఇచ్చారు. ఇదే అంశం పైన చిలకలూరిపేట నవతరం పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో రావు సుబ్రహ్మణ్యం మాట్లాడి వివరాలు తెలిపారు.

# ప్రారంభమైన ఐఏ అండ్ ఏడీ సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు

- ఆంధ్ర - తెలంగాణ రాష్ట్రాల జట్టుపై కేరళ టీం విజయం
- రెండో మ్యాచ్‌లో కర్నాటక జట్టుపై గెలిచిన : తమిళనాడు టీం
- స్కోర్ బోర్డును పరుగులు పెట్టించిన యువ క్రీడాకారులు





**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

మంగళగిరి ఏసీఏ ఇంటర్నేషనల్ స్టేడియంలో ప్రతిష్టాత్మక ఐఏ అండ్ ఏడీ సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్ -2025 ఘనంగా ప్రారంభమైంది. తొలిరోజు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వర్సెస్ కేరళ, తమిళనాడు వర్సెస్ కర్ణాటక మధ్య రెండు మ్యాచ్ లు ఆద్యంతం ఆసక్తిగా జరిగాయి. ఐపీఎల్ తరహాలో క్రీడాకారులు తమ ప్రతిభాపాటవాలను మైదానంలో ప్రదర్శించారు. క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా పోటీల్లో పాల్గొనేందుకు రెండు ఏపీ, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తోన్న జట్లు, దాదాపు 80 మంది క్రీడాకారులు మంగళగిరి స్టేడియానికి చేరుకున్నారు. సోమవారం ఉదయం 9 గం.లకు ఆడిట్ జనరల్ కార్యాలయం సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్స్ భాస్కర్ కల్లూరు, కిషోర్ రెడ్డి, ఆర్. శ్యామ్, రాకేష్ నాయక్, ఎన్. నిఖిలలు జెండా ఊపి టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వాహకులు, విజయవాడ ఆడిట్ జనరల్ కార్యాలయం సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ భాస్కర్ కల్లూరి మాట్లాడుతూ నిరంతరం తమ పనిలో నిమగ్నమై ఉంటున్న ఉద్యోగులు ఈ క్రికెట్ పోటీలు ఆటవిడుపుగా ఉంటాయని తెలిపారు.. మంగళగిరిలోని ఏసీఏ ఇంటర్నేషనల్ స్టేడియంలో ప్రతిష్టాత్మక ఐఏ అండ్ ఏడీ సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్ 2025 ను ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.. విజయవాడలోని ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ కార్యాలయం నేతృత్వంలో తొలిసారి నిర్వహిస్తోన్న సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్ ఇది అని అన్నారు. క్రీడలు ఆడే స్ఫూర్తి గొప్పదని ప్రతి ఒక్కరూ క్రీడలను ఆడుతూ మానసిక శారీరక దృఢత్వాన్ని పెంపొందించు కోవాలన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొనవలసిందిగా కోరారు. మంగళగిరి స్టేడియం క్రీడలకు అద్భుతమైన వేదికగా నిలిచిందన్నారు. ఈ స్టేడియంకు వచ్చే అప్రోచ్ రోడ్ల నిర్మాణాలు చేపడితే మరింత సౌకర్యవంతంగా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్ర విభజన అనంతరం తొలిసారి రాష్ట్రంలో ఈ మ్యాచ్ లు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ మ్యాచ్ ల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులకు రంజీ, ఐపీఎల్ వంటి టోర్నీల్లో పాల్గొనే అవకాశం దక్కుతుందన్నారు. టోర్నమెంట్ లో భాగంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ టీమ్ ల మధ్య తొలి మ్యాచ్ జరిగింది. కర్ణాటకపై తమిళనాడు జట్టు 3 వికెట్ల తేడాతో నెగ్గింది. తొలుత టాస్ గెలిచిన కేరళ టీం మొదట బౌలింగ్ ఎంచుకోగా బ్యాటింగ్ చేపట్టిన ఆంధ్రప్రదేశ్-తెలంగాణ జట్టు నిర్దేశిత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 96 పరుగులు చేసింది.. ఆంధ్ర, తెలంగాణ జట్టుకు చెందిన రవితేజ 40, యష్ కొటారి 26 పరుగులు చేశారు. కేరళ జట్టుకు చెందిన బౌలర్ అంకిత్ మిశ్రా నాలుగు ఓవర్లలో 17 పరుగులు ఇచ్చి 4 వికెట్లు తీశారు. కార్తికేయ 11 పరుగులు ఇచ్చి 1 వికెట్ తీశారు. అనంతరం 97 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ కి దిగిన కేరళ జట్టు కేవలం 18.3 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 100 పరుగులతో లక్ష్యం పూర్తి చేసి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ జట్టుపై ఘన విజయం సాధించింది..కేరళ జట్టులో మహమ్మద్ షన్ను 49 బంతులలో 43 పరుగులు చేశారు. శాలీ శ్యామ్సన్ 25 పరుగులు చేశారు. బౌలింగ్ విభాగంలో ఆంధ్రా, తెలంగాణకు జట్టుకు చెందిన రవితేజ 1 వికెట్ తీసి 9 పరుగులు సమర్పించుకున్నారు. సన్నీ 1 వికెట్ తీసి 15 పరుగులు ఇచ్చారు. టోర్నమెంట్ లో భాగంగా రెండో మ్యాచ్ తమిళనాడు, కర్ణాటకల మధ్య ఆద్యంతం ఉత్కంఠంగా సాగగా చివరికి కర్ణాటకపై తమిళనాడు జట్టు 3 వికెట్ల తేడాతో నెగ్గింది. తొలుత తమిళనాడు జట్టు టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకోగా మొదట బ్యాటింగ్ ప్రారంభించిన కర్ణాటక జట్టు నిర్దేశిత 20 ఓవర్లలో 4 వికెట్ల కోల్పోయి 169 పరుగులు చేసింది. కర్ణాటక జట్టు బ్యాట్స్ మెన్ లు హెచ్. అర్జున్ 47 పరుగులతో అజేయంగా నిలవగా శరత్ బీఆర్ 23 బంతుల్లో ఆరు ఫోర్లు, ఒక సిక్స్ తో 40 పరుగులు చేశారు. కర్ణాటక జట్టు కెప్టెన్ జె సుచిత్ 16 బంతుల్లో రెండు సిక్స్ లు, రెండు ఫోర్లతో 31 పరుగులు తీసి నాటౌట్ గా నిలిచారు. తమిళనాడు జట్టు బౌలర్లు విఘ్నేష్, అశ్విన్ బాలాజీ, పాండియా రాజ్ ఒక్కో వికెట్ తీశారు. తమిళనాడు రాష్ట్ర జట్టు 170 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించి చివరి ఓవర్ చివరి బంతి వరకు ఉత్కంఠంగా సాగిన పోరులో గెలిచింది. చివరి ఓవర్ లో ఆరు బంతులకు 8 పరుగులు తీయాల్సి ఉండగా ఐదు బంతుల్లో ఏడు పరుగులు తీసి మ్యాచ్ ను టై చేశారు. చివరి బాల్ ను బాట్స్ మెన్ ఎంతో చాకచక్యంగా బైస్ రన్ తీయటంతో మ్యాచ్ ను గెలుపొందారు. తమిళనాడు జట్టులో వేదాంత్ భరద్వాజ్ 57 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్స్ లతో 83 పరుగులు చేసి మ్యాచ్ ను విజయతీరాలకు చేర్చాడు. విఘ్నేష్ 27 పరుగులు చేసి మ్యాచ్ కు వెన్నుదన్నుగా నిలిచారు. కర్ణాటక బౌలర్స్ దర్శన్ 2 వికెట్లు తీసి 13 పరుగులు ఇవ్వగా, జై 2వికెట్లు పడగొట్టి 31 రన్స్ ఇచ్చారు. మంగళవారం ఉదయం 9 గం.లకు ఆంధ్ర - తెలంగాణ జట్టు, తమిళనాడు జట్ల మధ్య, అనంతరం మధ్యాహ్నం 1 గం.ల నుండి కేరళ, కర్ణాటక రాష్ట్రాల మధ్య మ్యాచ్ లు జరగనున్నాయి. కార్యక్రమం ప్రారంభమైన అనంతరం ఆంధ్రప్రదేశ్ తరపున జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో ప్రాతినిధ్యం వహించి అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన నీలం మణి శ్రావణిని నిర్వాహకులు అభినందించి బహుమతి అందజేశారు. గతంలో కామన్ వెల్త్ పవర్ లిఫ్టింగ్ ఫెడరేషన్ సర్టిఫికేట్ పొందడమే గాక ఆక్లాండ్ లో జరిగిన 84 ప్లస్ కేజీల ఈక్విప్డ్ పవర్ లిఫ్టింగ్ క్లాస్ సబ్ జూనియర్ కోటాలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన శ్రావణి జాతీయ, అంతర్జాతీయ ఇప్పటికే పదుల సంఖ్యలో ప్రభుత్వాలు, ప్రఖ్యాత వ్యక్తులు, సంస్థలు నుండి బహుమానాలు, ప్రశంసలు అందుకున్నారు..

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి దీవెనలు ప్రజలపై మెండుగా ఉండాలి

## ఎమ్మెల్సీ, టీటీడీ పాలకమండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి





**మాచవరం, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం మాచవరం మండలంలోని మొర్జంపాడు శ్రీలక్ష్మి నరసింహస్వామి వారి 69వ కళ్యాణ మహోత్సవ సందర్భంగా ఎమ్మెల్సీ, టీటీడీ పాలక మండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దీవెనలు ప్రజలపై మెండుగా ఉండాలని ఆయన అన్నారు. ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తికి ఆలయ పూజలు శ్రీ లక్ష్మి నరసింహ సేవా సంఘం సభ్యులు ఘన స్వాగతం పలుకుతూ దుశ్యాలవలతో సన్మానించారు. ఎమ్మెల్సీ ప్రత్యేక పూజ కార్యక్రమం లో పాల్గొనీ. శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారి కళ్యాణం నకు ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాల భక్తులు తరలి వస్తూ ఉంటారని ఆయన అన్నారు. పల్నాడు ప్రాంతం లో మొర్జంపాడు తిరణాల కు ప్రత్యేకత వుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో, టిడిపి మండల కన్వీనర్ బడి గుంచల వెంకటేశ్వర్లు, పల్నాడు జిల్లా తెలుగు రైతు ఉపాధ్యక్షులు దున్నా చెన్నయ్య చౌదరి, గుర్రం రామారావు, గడిపూడి సైదయ్య, గడిపూడి శ్రీకాంత్, రాంబాబు, పలు గ్రామాల టిడిపి సర్పంచ్లు టిడిపి నాయకులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంతకీ ఆయన చెప్పిందేంటి..!

(మొదటి పేజీ తరువాయి)

చెబుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడెక్కడ కూటమి నేతల మధ్య భేదాభిప్రాయాలు ఉన్నాయో కూడా వివరించినట్లు చెబుతున్నారు. మంత్రి లోకేష్, ప్రశాంత్ కిషోర్ భేటీ వెనుక ఉన్న అంశాలను ఆసక్తికరంగా పరిశీలిస్తే అనేక విషయాలు అవగతమవుతాయి. రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ రాష్ట్ర మంత్రి నారా లోకేశ్‌తో భేటీ అయ్యారు. ఢిల్లీలోని ముఖ్య మంత్రి నివాసం 1-జన్‌పథ్‌కు పీకే వచ్చారు. అక్కడ దాదాపు గంటకు పైగా లోకేశ్‌తో చర్చలు జరిపారు. ఏపీలో 2019 ఎన్నికల్లో పీకేకు చెందిన ఐప్యాక్ వైసీపీ తరఫున పనిచేసింది. ఆతర్వాత ఐప్యాక్ నుంచి ఆయన బయటకు వచ్చేశారు. బిహార్‌లో 'జన్ సురాజ్' పేరుతో సొంతంగా పార్టీ ఏర్పాటు చేశారు. కాగా, 2024 ఎన్నికల సమయంలో పలు సందర్భాల్లో పీకే టీడీపీ అధినేత చంద్రబాబుతో భేటీ అయ్యారు. ఏపీలో జగన్ ఓటమి ఖాయమని ముందుగానే పీకే చెప్పుకొచ్చారు. టీడీపీకి పని చేస్తున్న రాబిన్ శర్మ టీంతో కలిసి కొన్ని కీలక వ్యూహాలు.. సూచనలు ఆ సమయం లోనే ప్రశాంత్ కిశోర్ టీడీపీకి అందించారు.

**గ్రౌండ్ రియాల్టీ**

ఇక, ఇప్పుడు ఏపీతో పాటుగా తెలంగాణ రాజకీయాల పైన లోకేష్ తో ప్రశాంత కిశోర్ చర్చించినట్లు సమాచారం. తెలంగాణలో బీజేపీ స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీతో కలిసి వెళ్లాలని భావిస్తోంది. ఈ మేరకు ప్రతిపాదన చర్చకు వచ్చింది. దీంతో, ఈ అంశం పైన ప్రశాంత్ కిశోర్ తో లోకేష్ ప్రధానం గా చర్చ చేసినట్లు తెలుస్తోంది. తెలంగాణలో టీడీపీ యాక్టివ్ అయ్యే అవకాశం.. గ్రేటర్ తో పాటుగా రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయ సమీకరణాలు.. కాంగ్రెస్ ప్రభుత్వం బలం - బలహీనతల పైన ఈ చర్చ లో ప్రస్తావనకు వచ్చినట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో ఏపీలో ప్రభుత్వం పైన ప్రజల్లో ఉన్న అభిప్రాయం.. కూటమి పార్టీల మధ్య సమన్వయం కొరవడిన అంశాల ను ప్రశాంత్ కిశోర్ నివేదిక రూపంలో లోకేష్ కు అందించినట్లు తెలుస్తోంది.

**పీకే నివేదిక**

ఏపీలో కూటమి ప్రభుత్వ ఎనిమిది నెలల పాలన పైన టీడీపీ నాయకత్వం ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయి నుంచి సమాచారం సేకరిస్తోంది. పథకాల అమలు విషయంలో వస్తున్న ఫీడ్ బ్యాక్‌తో వాటి అమలు చేయాలనే ఆలోచన చేస్తోంది. ఇక, పవన్ - బీజేపీ రాజకీయ వ్యూహాల పైన టీడీపీ అలర్ట్ అవుతోంది. వారితో సఖ్యతగా ఉంటూనే...రాజకీయ పరిణామాలకు అనుగుణంగా భవిష్యత్ నిర్ణయా లను తీసుకుంటోంది. దీంతో.. ప్రధానంగా ఏపీలో కూటమి పాలన పైన ప్రజల్లో ఉన్న అంచనాలు, రాజకీయంగా మారుతున్న లెక్కల గురించి ప్రశాంత్ కిశోర్ కీలక సూచనలు.. అలర్ట్స్ ఇచ్చినట్లు సమాచారం. దీంతో, ఇప్పుడు పీకే సూచనల మేరకు రాజకీయంగా ఎలాంటి కొత్త నిర్ణయాలు అమలు అవుతాయనేది ఆసక్తి కరంగా మారుతోంది.

## నులిపురుగల మందుల పంపిణీ



**తెనాలి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని మున్సిపాలిటీ పాఠశా లలు, అంగన్వాడీ కేంద్రాల్లో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కమిషనర్ బి శేషన్న పర్యవేక్షణలో సోమవారం మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ టాబ్లెట్స్ తీసుకొని విద్యార్థులకు ఈ నెల 17న అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో పలువురు వైద్యాధికారుల, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్స్ యూనివర్సిటీకు జాతీయ స్థాయిలో స్వయం ఎన్‌పీటీఈఎల్ "ఏఏ" గ్రేడ్



**చేబ్రోలు మేజర్ న్యూస్ :** చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూని వర్సిటీకి ఐఐటీ మద్రాస్ విడుదల చేసిన జాతీయ స్థాయి స్వయం ఎన్‌పీటీఈల్ ర్యాంకింగ్స్‌లో "ఏఏ గ్రేడ్" లభించిందని యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ స్వయం ఎన్‌పీటీఈఎల్ విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో జాతీయస్థాయిలో 100లోపు ర్యాంక్ సాధించి "ఏఏ గ్రేడ్"ను సొంతం చేసుకుందన్నారు. ఎన్‌పీటీఈఎల్ నిర్వహించిన వివిధ రకాల కోర్సులలో విజ్ఞాన్స్ యూనివర్సిటీకు చెందిన విద్యార్థులు పాల్గొని 2814 కోర్సు సర్టిఫికెట్లు సాధించారన్నారు. వీటిలో 51 మందికి టాపర్స్, 29 గోల్డ్, 271 సిల్వర్, 978 ఎలైట్, 1536 మంది సాధారణ ఉత్తీర్ణత సర్టిఫికెట్స్ సాధించారని వెల్లడించారు. 2024వ సంవత్సరంలో ఎన్‌పీటీఈఎల్ నిర్వహించిన వివిధ రకాల కోర్సులలో జూలై నుంచి డిసెంబర్ వరకు నిర్వహించిన కోర్సులలో ఉత్తమ ప్రతిభకు గాను విజ్ఞాన్స్ యూనివర్సిటీకు ఈ "ఏఏ గ్రేడ్" లభించిందని వెల్లడించారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ వరుసగా 7వ సారి 100లోపు ర్యాంక్ సాధించిందని పేర్కొన్నారు. "ఏఏ గ్రేడ్" సాధించడానికి కృషి చేసిన టీం సభ్యులను విజ్ఞాన్స్ యూనివర్సిటీ సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి ( ఎమ్మెస్, ఎఫ్.పీ.ఓఎస్), వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు అభినందించారు.

# జనసేన పార్టీలో క్రమశిక్షణకు, నైతిక విలువలకే పెద్దపీట

## పార్టీ గీత దాటితే ఎవరిపై నైన చర్యలు

## జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి



**చిలకలూరిపేట మేజర్ న్యూస్**

జనసేన పార్టీ కార్యకర్తలు, నాయకులకు అత్యంత భరోసా కల్పిస్తూనే, హద్దు మీరితే, క్రమ శిక్షణ తప్పితే కఠినంగా నిర్ణయాలు తీసుకుంటుందని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో–కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. సోమవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో జనసేన పార్టీ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిందని, తన ధైర్యాన్ని ఓ కవచంగా పెట్టి జనసేన పార్టీని నడిపిస్తున్న అధినేత పవన్ కళ్యాణ్ అనేక సవాళ్లను ఎదుర్కొని డిప్యూటీ సీఎం పదవిని చేపట్టి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారని వెల్లడించారు. పార్టీ నిర్దేశించిన గీత దాటితే ఎవరిపై నైన చర్యలు తీసుకొని ప్రజాస్వామ్య విలువలు కాపాడుతూ చరిత్రలో నిలిచిపోతుందని పేర్కొన్నారు.

**జనసైనికులు సమాజ మార్గదర్శకులు**

ప్రజలకు ఉపయోగపడే విషయాలపై దృష్టి సారించి, సమాజానికి ఉపయోగపడని వ్యక్తిగత విషయాలను పక్కనపెట్టా లని గతం నుంచి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జనసైనికులకు హితబోధ చేస్తునే ఉన్నారని బాలాజి వెల్లడించారు. జనసేన పార్టీలో క్రమశిక్షణకు పెద్దపీట వేస్తుందని, సమాజానికి హాని చేసే విషయాలపై పార్టీ నాయకత్వం వెనువెంటనే స్పందిస్తుందని పేర్కొన్నారు. పార్టీ క్రమ శిక్షణ విషయంలోనూ, ఆడ పిల్లల రక్షణ విషయం లోనూ పవన్ కల్యాణ్ చాలా కఠినంగా ఉంటారని, ఇదే విషయం పలు సందర్భాల్లో స్పష్టమైందన్నారు. పార్టీకి చేసిన సేవల కన్నా ప్రజల్లో ఎలా ఉన్నారన్న విషయానికి, నైతిక విలువలకు జనసేన ప్రాధాన్యత ఇస్తుందన్నారు. గతంలో కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ పై , సంక్రాంతి సంబరాల్లో కోడి పందేల బరుల వద్ద స్థానిక జనసేన నేత ముప్పా గోపాలకృష్ణ.. పార్టీ జెండాలు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంపై, క్రొవ్విడి గ్రామ జనసేన పార్టీ అధ్యక్షుడు వాకమూడి ఇంద్రకుమార్ పుట్టిన రోజు అసభ్యకరమైన డ్యాన్సులు ఏర్పాటు చేశారన్న ఆరోపణలపై పార్టీ అధిష్ఠానం చర్యలు తీసుకుందన్నారు.

తాజాగా తిరుపతి నియోజకవర్గ జనసేన ఇన్చార్జి కిరణ్ రాయల్ పై పార్టీ చర్యలు తీసికొని చట్టానికి ఎవరూ అతీతులు కారని, చట్టం తన పని తాను చేసుకుపోతుందన్న సంకేతం ఇచ్చిందన్నారు. జనసైనికులు, వీరమహిళలు జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ సూచించిన మార్గంలో నడిచి మార్గదర్శకులుగా మారాలని కోరారు.

# మృతుల కుటుంబాలకు ప్రభుత్వం, పార్టీ అండగా ఉంటుంది

## శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ.

## బాధిత కుటుంబాలకు రూ.10,000 ల చొప్పున ఆర్థిక సాయం అందజేసిన కన్నా





**ముప్పాళ్ళ, మేజర్ న్యూస్ :**

ట్రాక్టర్ బోల్తా పడిన ప్రమాదంలో ఇలా పేద వర్గాల వారు చనిపోవడం దురదృష్ట కరమని, మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మాజీ మంత్రి, శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం చాగంటివారిపాలెం గ్రామంలో.. బొల్లవరం అడ్డరోడ్డు దగ్గరలో మిర్చి కూలికి వెళ్లి వస్తూ జరిగిన సంఘటనలో మృతి చెందిన కుటుంబాలను ఆయన పరామర్శిం చారు. ఈ సంఘటనలో మృతి చెందిన మధిర గంగమ్మ,మధిర సామ్రాజ్యం, తేనేపల్లి పద్మావతి,చక్కెర మాధవి ల పార్థివ దేహాలకు ఆయన పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రభుత్వపరంగా వచ్చే ఆర్థిక సహాయాన్ని వేగంగా అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఆయన వ్యక్తిగతంగా ప్రతి కుటుంబానికి రూ. 10 వేల చొప్పున, నాలుగు కుటుంబాలకు తక్షణ సాయం అందించారు. ఆయనతోపాటు మండల పార్టీ అధ్యక్షులు బత్తుల నాగేశ్వరరావు, గ్రామ నాయకులు,మధిర రామ్మోహన్ రెడ్డి, పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# చదువుతోపాటు ఆరోగ్యము ముఖ్యమే

- పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు.
- పాఠశాలలో ఆల్బెండజోల్ మాత్రాలను పంపిణీ చేసిన కలెక్టర్.





**ముప్పాళ్ళ, మేజర్ న్యూస్ :**

విద్యార్థులకు చదువుతోపాటు ఆరోగ్యం కూడా ముఖ్యమేనని, మీరు ఆరోగ్యంగా ఉంటేనే మీ లక్ష్యాలు సాధనకు దృష్టి సారిస్తారని పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు అన్నారు. సోమవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బి రవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అరుణ్ బాబు మాట్లాడుతూ పొట్టలో నులిపురుగులు ఉంటే తీసుకున్న ఆహారం శరీరానికి సరిపోయినంత పోషణ శక్తిని ఇవ్వలేదని, శక్తి సరిపోకపోతే మీకు నీరసం వస్తుంది. నీరసం వస్తే బడి మానేస్తారు. బడి మానేస్తే చదువు పాడవుతుంది. అందుకే మీ లక్ష్యాలను సాధించాలంటే ఆరోగ్యం పై కూడా దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు.. నులిపురుగుల నిర్మూలనకు ప్రభుత్వం ఆల్బెండజోన్ మాత్రలను అందిస్తుందని,మీరు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఎలాంటి ఆందోళన చెందకుండా ప్రతి ఒక్కరూ ఈ మాత్ర వేసుకోవాలి సూచించారు. విద్యా, వైద్య శాఖల సిబ్బంది కూడా బడికి రాని వారిని గుర్తించి వారి తల్లిదండ్రులకు నులి పురుగుల నిర్మూలపై అవగాహన కలిగించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం ఆయన విద్యార్థులకు మాత్రలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎం అండ్ హెచ్ ఓ బి రవి మాట్లాడితూ ఏడాదిలో రెండుసార్లు విద్యార్థులకు నిలుపురుగుల నిర్మూలన కార్యక్రమం లో భాగంగా ఆల్బెండజోల్ మాత్రలను అందిస్తున్నామన్నారు. ఒకటి నుంచి తొమ్మిదిలోపు వయసు ఉన్న విద్యార్థులందరికీ ఈ మాత్రలను పంపిణీ చేస్తున్నామన్నారు.జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్ చంద్రకళ మాట్లాడుతూ విద్యార్థులకు హెల్త్ ఎడ్యుకేషన్ చాలా అవసరం అన్నారు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ సూచనల మేరకు దేశవ్యాప్తంగా సామూహికంగా నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం జరుగుతుందన్నారు. దేశంలో 2.41 మిలియన్ల విద్యార్థులలో రక్తహీనత ఉందని, మంచి ఆరోగ్యం కోసం ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్డిఓ రమణా కాంత్ రెడ్డి,, తహసీల్దార్ భవాని శంకర్, ఎంపీడీవో పి జె విలియమ్స్, ఎం ఈ ఓ- 2 సీతారామిరెడ్డి, ఈఓపి ఆర్డి రూపవతి, ఐసిడిఎస్, విద్య ,వైద్య ఆరోగ్యశాఖ ల అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# ఆహార పట్టికను తప్పనిసరిగా అమలు చేయండి

- జిల్లా వైద్య, విద్య శాఖ అధికారులు బి రవి, ఎల్ చంద్రకళ..



**ముప్పాళ్ళ, మేజర్ న్యూస్**

ప్రభుత్వం సూచించిన విధంగా విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన కార్యక్రమంలోని ఆహార పట్టికను తప్పనిసరిగా అమలు చేయాలని పల్నాడు జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్ చంద్రకళ, వైద్య ఆరోగ్య శాఖ అధికారి బి రవిలు పేర్కొన్నారు. సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో వారు పాల్గొని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ అనంతరం బడి భోజనాన్ని వారు పరిశీలించారు. విద్యార్థులను అడిగి ఆహార రుచిని తెలుసుకున్నారు. వేడిగా నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని నిర్వాహకు లకు సూచించారు. వారితోపాటు పీహెచ్ సి వైద్యులు డాక్టర్ రమాదేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# ప్రమాదకంగా మారుతున్న ప్రయాణం



**తెనాలి, మేజర్ న్యూస్**

బస్సు, ఆటోలలో ప్రయాణం కొన్ని సమయాల్లో ప్రమాదకంగా మారుతున్నాయి. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం కళాశాలలకు వెళ్లి వచ్చే సమయంలో రద్దీ ఎక్కువగా ఉంటుంది. విద్యార్థులు బస్సుల్లో పుట్ పాత్ లపై వ్రేలాడుతూ ప్రయానిస్తున్నారు. బస్సు ఎక్కే దారిలో వరకు కిక్కిరిసి ఎక్కడంతో పాటు పుట్‌పాత్‌లపై వ్రేలాడుతూ ప్రయాణించడం చూసిన జనం నిర్ఘాంత పోతున్నారు. ఇటువంటి వాటివలన విద్యార్థులు, జనం ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. ఈవిధమైన ప్రయాణాలు నివారించకపోతే ప్రమాదలు మరిన్ని జరిగే అవకాశం ఉంది. కళాశాలలో, ఇండ్ల వద్ద ఇటువంటి విషయాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇక ఆటో లలో ప్రయాణ మయితే చెప్పనవసరం లేదు. ఆటోలలో ఇష్టారాజ్యంగా జనాన్ని ఎక్కించేస్తున్నారు. తరచూ ఆటో ప్రమాదాలు జరుగుతూనే వున్నాయి. ఈ విషయంపై ఆర్టీవో, పోలీసు అధికారులు దృష్టి సారించి ఆటోలలో కిక్కిరిసి ప్రయాణికులను ఎక్కించకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనాఉంది. బస్సుల్లో డోర్ల వద్ద ప్రయాణికులు ఉండకుండా చర్యలు తీసుకునేందుకు ఆర్ టి సి అధికారులు తమ సిబ్బందిని హెచ్చరించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

# విద్యార్థులకు ఆల్బెండజోల్ బిళ్ళలు పంపిణీ చేసిన ఎంపీడీవో ఏ .శ్రీనివాసరావు



**దుగ్గిరాల, మేజర్ న్యూస్**

విద్యార్థులకు. విద్య తో పాటు ఆరోగ్యం కూడా ముఖ్యమైనదని విద్యార్థుల0. దరూ ఆరోగ్యంగా ఉంటే అనుకున్నది సాధిస్తారని దుగ్గిరాల ఎంపీడీవో ఏ .శ్రీనివాసరావు అన్నారు. సోమవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవంను పురస్కరించుకుని మండల కేంద్రమైన దుగ్గిరాలలోని జిల్లా పరిషత్ బాలి. కోన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ బిళ్ళల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు .కార్యక్రమానికి పాఠశాల హెచ్ఎం ఎస్ శోభా దేవి. పిహెచ్సి వైద్యులు, ఎంఈఓ కే. శ్రీనివాసరావు, హెల్త్ ఎడ్యుకేటర్ వి .సుబ్బారావు, సిహెచ్ఓ బుజ్జి ఏఎన్ఎం శ్యామల, హెచ్ఎం శోభా దేవి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టి కృషితోనే నులిపురుగుల నివారణ సాధ్యం



పెదకాకాని మేజర్ న్యూస్: వైద్య ఆరోగ్యశాఖతోపాటు మిగిలిన అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతోనే నులిపురుగుల నివారణ సాధ్యమవుతుందని పెదకాకాని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు పేర్కొన్నారు సోమవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా పెదకాకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అన్ని అంగన్వాడీ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో కళాశాలలోని 15166 మంది విద్యార్థులకు గాను 14407 మంది పిల్లలకు నులిపురుగు నివారణ మాత్రలు మింగించడం జరిగినది పెదకాకాని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని ఎంపీడీవో శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ ఏం వసంతరావు మండల విద్యాశాఖ అధికారి శంకర రాజు పెదకాకాని జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యాధికారి డాక్టర్ పి ప్రవీణ దీప్తి సూపర్వైజర్ పి శ్రీను పాల్గొన్నారు.

# ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి

**తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు**



**తాడేపల్లి, మేజర్ న్యూస్:**

కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ సోమవారం తాడేపల్లి పట్టణంలో పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రాడ్యుయేట్ ఓటర్లకు కరపత్రాలు అందజేసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, వల్లభనేని వెంకట్రావు మాట్లాడుతూ విద్యావంతులైన గ్రాడ్యుయేట్లు, టీచర్లు అన్ని వర్గాల వారు సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి సంపూర్ణ విజయం అందించారని, అదే వరవడితో కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా పయనిస్తుంది అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి అత్యంత ప్రాముఖ్యతనిస్తూ పాలన సాగిస్తున్నార న్నారు. ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ పట్టభద్రులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని, వారి సమస్యలను పరిష్కరించి అభివృద్ధికి పాటుపడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ తాడిబోయిన భాస్కర్, కొర్రపాటి విజయ్, ప్రసాద్, దుర్గారావు, మల్లేశ్వరరావు, జి.నాగేశ్వరరావు, తాడిబోయిన గోపి, చల్లా రంగా తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి.



దుగ్గిరాల, మేజర్ న్యూస్. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మండల కేంద్రమైన దుగ్గిరాల రెవెన్యూ కార్యాలయం ఎదుట సోమవారం సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం మహిళా సమైక్య ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. నిరసన అనంతరం తాసిల్దా.ర్ సునీతకు వినతి పత్రాన్ని అందజేశారు. ఇదేవిధంగా తుమ్మపూడిగ్రామంలోని సచివాలయ కార్యదర్శి కిరణ్ కుమార్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సిపిఐ సహాయ కార్యదర్శి యార్ల గడ్డ వెంకటేశ్వరరావు , యార్ల గడ్డ శివయ్య ,షేక్ .కరీముల్లా, వి.రమేష్ బాబు, లక్ష్మీ ,జ్యోతి ,మౌనిక, చిలకమ్మ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు..

## మంగళగిరిలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



మంగళగిరి,మేజర్ న్యూస్: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ఈనెల 27న పురస్కరించుకుని కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని టీడీపీ నాయకులు కోరారు. సోమవారం మంగళగిరి పట్టణం, మంగళగిరి మండలంలో గ్రాడ్యుయేట్ ఓటర్ల వద్దకు వెళ్లి కరపత్రాలు అందించారు. అభివద్ధి కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకుని ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీలక్ష్మీనరసింహ గోల్డ్ స్మిత్ వెల్ఫేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి గాజుల శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు అందె మురళీ తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణ కార్యక్రమ నిర్వహణను పరిశీలించిన జిల్లా మలేరియా అధికారి



**తెనాలి, మేజర్ న్యూస్**

పట్టణంలోని వివిధ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో జరుగుతున్న నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని జిల్లా మలేరియా అధికారి తలాటం మురళీకృష్ణ సుబ్బరాయణం పర్యవేక్షించారు. ఆల్బెండజోల్ 400 మిల్లీగ్రాముల మాత్రలను పిల్లలకు పంపిణీ చేస్తున్న విధానం పరిశీలించి దాని యొక్క ప్రాధాన్యతక్రమాన్ని వివరించారు. నులిపురుగులు కడుపులో ఉండటం వలన పిల్లలలో రక్తహీనత, పోషకాహార లోపంతో నీరసముగా ఉండటం, శారీరక, మానసిక ఎదుగుదల లోపాలు కనపడటం వంటివి జరుగుతాయని పిల్లల అభివృద్ధికి ఆటంకం కలిగిస్తాయని కనుక అన్ని పాఠశాల లోను అంగన్వాడి పాఠశాల లోను అదేవిధంగా పాఠశాలలకు వెళ్ళని పిల్లలకు కూడా ఈ ఆల్బెండజోళ్ళు మాత్రమే ఉచితంగా పంపిణీ చేస్తున్నామని చెప్పారు. తెనాలి పట్టణం కొత్తపేటలోని స్కూళ్ళు నందు జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని స్వయంగా పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో తెనాలి మలేరియా సహాయ అధికారి చిరసాని ప్రభాకరరెడ్డి, సబ్ యూనిట్ అధికారులు వంగలపున్నారెడ్డి,అందె బాలచంద్రమౌళి, శ్రీకంఠ ఉమాకాంత్, శివగణేష్ సీనియర్ హెల్త్ ఇన్స్పెక్టర్ గుద్ధంటి రవికుమార్ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.
పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

# పిల్లలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

**- జేడీ డాక్టర్ కె అర్జునరావు**



**మంగళగిరి, మేజర్ న్యూస్:**

నగరంలోని ఇందిరా నగర్ యూపీహెచ్సీ పరిధి వీవర్స్ కాలనీ నగరపాలక సంస్థ హైస్కూల్లో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు అల్బెండజోల్ టాబ్లెట్లు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా చైల్డ్ హెల్త్ అండ్ ఇమ్యూనిజేషన్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కె అర్జునరావు హాజరై మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జేడీ మాట్లాడుతూ రెండు సంవత్సరాల నుంచి 19 సంవత్సరాలు పిల్లలకు మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు చాక్లెట్ మాదిరిగా మాత్రలు నమిలి తినవచ్చన్నారు. రెండు సంవత్సరాల లోపు పిల్లలకు అర ట్యాబ్లెట్ పొడి చేసి ఇవ్వాలన్నారు. ఫలితంగా పిల్లల పొట్టలోని నులి పురుగులు చనిపోయి, రక్తహీనత నివారించవచ్చన్నారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలతో పాటు ఇంటి వద్ద పిల్లలకు కూడా మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మాత్రలు తీసుకోనని పిల్లలకు రెండో విడతలో 17వ తేదీన పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అడిషనల్ కమిషనర్ శకుంతల మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో 55 వేల మంది విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. 11 యూపీహెచ్సీ పరిధిలోని ఆయా యూపీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ అనూష మాట్లాడుతూ నులి పురుగుల వలన పిల్లలలో రక్తహీనత, ఎదుగుదల లేకపోవడం, రోగనిరోధక శక్తి తగ్గుట, చురుకుదనం లేకపోవడం ఉంటాయని, వాటిని నిర్మూలించడానికి అల్బెండజోల్ మాత్రలు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉజ్మా ఫర్హాన, హైస్కూల్ హెచ్ఎం శ్రీనివాసరావు, ఏఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు



**తెనాలి, మేజర్ న్యూస్**

స్థానిక షరాఫ్ బజార్ లోని శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ%శీ%లో స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో మూడవ రోజైన సోమ వారం ఉదయం శ్రీ సూర్య ప్రభ వాహన సేవ, సాయంత్రం శ్రీ చంద్ర ప్రభ వాహన సేవ అంగరంగ వైభవంగా నిర్వహించారు. పట్టణ పురవీధుల్లో కనుల పండుగగా కొనసాగిన వాహన సేవలలో భక్త విశేషంగా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.ఆలయ వంశపారంపర్య అర్చకులు రొంపిచర్ల శ్రీనివాసమూర్తి పర్యవేక్షణలో, వేదాంతం నాగ మారుతి బృందం వైఖానస ఆగమ రీతిలో వైదిక క్రతువు ను ఘనంగా నిర్వహించారు. . కార్యక్రమాలను ఉద్దేశించి ఆలయ ఈవో అవుతు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించే కార్యక్రమాలను వివరించారు. 11వ తేదీన శ్రీ సువర్చల హనుమత్ కళ్యాణ%శీ%,12 తేదీన శ్రీవారి రథోత్సవం, 13 పూర్ణాహుతి 14 పుష్పవతి జరుగుతాయని తెలిపారు. మూడో రోజున సోమవారం విశేష పూజలు నిర్వహించి, నిత్య హోమము , వాహన సేవలు నిర్వహించడం జరిగిందన్నారు. ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయాన్ని ప్రత్యేక అలంకరణతో విద్యుత్ దీపాలతో శోభాయమనంగా తీర్చిదిద్దారు.కార్యక్రమంలో ఆర్ సురేష్, వ్యవస్థాపక కుటుంబ సభ్యులు నితిన్ శాండిల్య, శ్రీ విఖన శ్రీనివాస ట్రస్ట్ సభ్యులు మూర్తి వెంకటేశ్వరరావు, గుడివాడ బాలకృష్ణ, జంధ్యం రామారావు, మదుపల్లి చంద్రశేఖర్, సంకీర్తన బృందం అధ్యక్షురాలు మూర్తి అనురాధ, సభ్యులు పాల్గొన్నారు.

# పారిశుధ్యం, డ్రైన్ల శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి

## నగర కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు నగర పాలక సంస్థ,మేజర్ న్యూస్ :**

గుంటూరు నగరంలో వార్డ్ సచివాలయాల వారీగా పారిశుధ్య పనుల్లో మెరుగుదల ఉండాలని, డ్రైన్ల శుభ్రంపై ప్రత్యేక దృష్టి సారించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ప్రజారోగ్య అధికారులు, కార్యదర్శులకు స్పష్టం చేశారు. సోమవారం కమిషనర్ తమ రోజువారీ పర్యటనలో భాగంగా రెడ్డిపాలెం, గోరంట్ల, శ్యామలా నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి, అభివృద్ధి, పారిశుధ్య పనులను, చుట్టగుంట సెంటర్ లో అన్న క్యాంటీన్ ని పరిశీలించి, సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ప్రజారోగ్య విభాగం ద్వారా నగర ప్రజలకు మెరుగైన సేవలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందులో భాగంగా కార్మికులుగ ఉన్న వారు సూపర్వైజర్ల పేరుతో పారిశుధ్య పనులు చేయకుండా ఉండడం గమనించి, వారిని తప్పనిసరిగా పారిశుధ్య పనులు చేయాలని ఆదేశించామన్నారు. అలాగే శానిటరీ డివిజన్ల పెంపుతో పాటు కార్మికుల రేషనలైజేషన్ చేపట్టామన్నారు. పుష్ కాట్స్, డంపర్ బిన్స్ ని అందించామన్నారు. ప్రజారోగ్య రక్షణలో పారిశుధ్య విభాగం కీలకమని పలు చర్యలు తీసుకుంటున్నా, కొన్ని ప్రాంతాల్లో మార్పు ఉండడంలేదన్నారు. ఇక నుండి టం క్షేత్ర స్థాయి పర్యటనల్లో పారిశుధ్య పనులపై ప్రజల నుండి ఫిర్యాదులు అందితే సంబందిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తొలుత గోరంట్ల మస్టర్ పాయింట్ ని పరిశీలించి, కార్మికుల, కార్యదర్శుల హాజరు వివరాలు, సెలవుల రిజిస్టర్ ని తనిఖీ చేశారు. శ్యామల నగర్ పార్క్ ని పరిశీలించి, పార్క్ లో వాకింగ్ ట్రాక్, గ్రీనరీ పెంపుకు ప్రతిపాదనలు సిద్దం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం చుట్టగుంట సెంటర్ లోని అన్న క్యాంటీన్ ని పరిశీలించి, ఆహార పంపిణీ అనంతరం క్యాంటీన్ ని శుభ్రం చేయాలని, త్రాగునీటి సరఫరాని జాగ్రత్తగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. పర్యటనలో డిఈఈ రమేష్ బాబు, మధుసూదన్, ఆర్ఓ రవి కిరణ్ రెడ్డి, ఎస్ఎస్ లు ఆయుబ్ ఖాన్, సోమశేఖర్, టిపిఎస్ లు, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# వినుకొండలో అగ్నిమాపక కేంద్రం కోసం హోంమంత్రికి జీవీ వినతి

## శ్రీశైలం పర్యటనకు వెళ్తూ వినుకొండలో ఆగిన అనితకు స్వాగతం



**వినుకొండ, మేజర్ న్యూస్**

చీఫ్ విప్ జీవీ నివాసంలో అల్పాహారం స్వీకరించిన హోం మంత్రి అనిత వినుకొండకు అగ్నిమాపక కేంద్రాన్ని మంజూరు చేసి త్వరితగతిన ఏర్పాటు చేయాలని హోంమంత్రి వంగలపూడి అనితకు విజ్ఞప్తి చేశారు ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. అవసరమైన స్థలం కూడా సిద్ధంగా ఉందని, కావాల్సిన ఏర్పాట్లను వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తానని, హోంశాఖ తరఫున త్వరితగతిన అనుమతులు ఇప్పించాలని కోరారు. జీవీ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన హోంమంత్రి అనిత.. పరిశీలించి త్వరలోనే నిర్ణయం తీసుకుంటామన్నారు. సోమవారం శ్రీశైలం వెళ్తూ మార్గమధ్యంలో వినుకొండలో ఆగిన హోంమంత్రి అనితకు ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. జీవీ ఆంజనేయులు ఆహ్వానం మేరకు కొత్తపేటలోని ఆయన నివాసానికి వెళ్లారు. జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఆమెకు సాదర స్వాగతం పలికారు. జీవీ ఇంట్లో అల్పాహారం స్వీకరించారు. వంగలపూడి అనితనుఘనంగా సత్కరించి వేంకటేశ్వరస్వామి ప్రతిమను బహూకరించారు. ఈ సందర్భంగా పలు ముఖ్యమైన అంశాలపై చర్చించారు. వినుకొండలో పోలీసులకు కల్పించాల్సిన మౌలిక వసతులు, సౌకర్యాలపై కూడా చర్చకు వచ్చాయి. అనంతరం శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్షించేందుకు హోంమంత్రి అనిత బయలుదేరి వెళ్లారు.

# ట్రాఫిక్ నియమ నిబంధనల పట్ల అవగాహన అవసరం

## ట్రాఫిక్ ఎస్ఐ నారాయణ




**తాడేపల్లి, మేజర్ న్యూస్:**

ట్రాఫిక్ నియమ నిబంధనల పట్ల అవగాహన అవసరమని తాడేపల్లి ట్రాఫిక్ ఎస్ఐ నారాయణ అన్నారు. సోమవారం వడ్డేశ్వరం కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ లోని సెంటర్ ఫర్ ఎక్స్టెన్షన్ యాక్టివిటీస్ (సీఈఏ) ఆధ్వర్యంలో తాడేపల్లి మండలంలోని వడ్డేశ్వరం బ్రిడ్జి వద్ద ట్రాఫిక్ నియమ నిబంధనల పట్ల వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ నారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనదారుడు రోడ్డు ప్రయాణం చేసేటప్పుడు హెల్మెట్, సీట్ బెల్ట్ లు ధరించాలన్నారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు విద్యార్థులు వారి తల్లిదండ్రులకు, ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. ఎవరైనా రోడ్డు ప్రమాదం జరిగి చనిపోయినట్లయితే ఆ కుటుంబం రోడ్డు మీద పడుతున్నాయనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని తెలిపారు. ప్రతి విద్యార్థి ట్రాఫిక్ నియమాల పట్ల విద్యార్థి దశ నుండే క్రమశిక్షణతో పాటు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ అందరికీ ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ ఇంచార్జ్ వైస్ చాన్సలర్ డాక్టర్ కె. రాజశేఖర రావు, ప్రో వైస్ చాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి విభాగం ఇంచార్జి డీన్ డాక్టర్ కే. ఆర్.ఎస్. ప్రసాద్, అసోసియేట్ డీన్ డాక్టర్ శ్రీధర్, సి.ఈ.ఏ. కో-ఆర్డినేటర్ డాక్టర్ వెంకటేశ్వర్లు, సెక్యూరిటీ సిబ్బంది, సిఇఎ ప్రొఫెసర్ ఇంచార్జ్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, సి.ఈ.ఏ. వాలంటీర్లు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా సిపిఐ ఎం.ఎల్ లిబరేషన్ పార్టీ కార్యదర్శిగా తోట ఎన్నిక



**వినుకొండ, మేజర్ న్యూస్**

పల్నాడు జిల్లా సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ ప్రధమ మహాసభ సోమవారం ఘనంగా జరిగింది. ఈ మహాసభలో నూతనంగా జిల్లా కార్యదర్శిగా తోట ఆంజనేయులు ఏకగ్రీవ ఎన్నిక అయ్యారుద

## లెదర్ పార్కు భూమి చదును పనులు పర్యవేక్షించిన జీవీ, మక్కెన



**వినుకొండ మేజర్ న్యూస్**

ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన పారిశ్రామికాభివృద్ధిలో భాగంగా వినుకొండలో ఏర్పాటు కాబోతున్న లెదర్ పార్కు ఈ ప్రాంతానికి ఎంతో మేలు చేయనుందన్నారు చీఫ్ విప్, స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ఇచ్చిన మాట ప్రకారం మల్టీ నేషనల్ కంపెనీలతో కొలువుదీరనున్న లెదర్ పార్క్ ఇక్కడి పారిశ్రామిక ప్రగతిలో కీలకంగా మారనుందన్నారు. వినుకొండ మండలం వెంకుపాలెం వద్ద లెదర్ పార్కు ఏర్పాటు కాబోతుందని తెలిపారు. సోమవారం అందుకు సంబంధించి కేటాయించిన భూముల్ని ఆయన పరిశీలించారు. వెంకుపాలెం వద్ద సర్వే నెంబర్ 1లో కేటాయించిన 98.20 ఎకరాల రెవెన్యూ పోరంబోకు భూములను మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతో కలసి చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు సందర్శించారు. యంత్రాలతో ముమ్మరంగా సాగుతున్న భూముల చదును పనుల్ని పర్యవేక్షించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడిన చీఫ్ విప్ జీవీ లెదర్ పార్క్‌లో రీబాక్, పుమా, నైక్ వంటి పలు దిగ్గజ సంస్థలు తమ పరిశ్రమలు ఏర్పాటు చేయనున్నాయన్నారు. ఈ పార్కు నిర్మాణం ద్వారా 20 వేల నుంచి 30 వేలమంది చర్మకారులకు ఉపాధి లభించబోతోందన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారం, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, తాను ఎంతోకాలంగా ఈ పార్క్ కోసం చేసిన ప్రయత్నాలు ఇలా కార్యరూపం దాల్చుతూ ఉండడం చాలా సంతోషం అందిస్తోన్నట్లు తెలిపారు. చర్మకార వృత్తిదారుల ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఎప్పటి నుంచో ఈ పార్క్ ఏర్పాటు చేయాలన్న ప్రయత్నాలు ఉన్నా మధ్యలో వైకాపా ప్రభుత్వంలో కనీసం పట్టించుకోలేదన్నారు. లెదర్ పార్క్ వస్తే ఆ వృత్తిలోని యువతకు ఆధునిక, సాంకేతిక శిక్షణ ఇచ్చి నైపుణ్యాలు పెంచే అవకాశం ఉన్నా గత ప్రభుత్వం పట్టించుకోక పోవడం విషాదమని వాపోయారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మళ్లీ ఆ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టి సారించడం, కేంద్రంతో సమన్వయం, సహకారంతో ఇలా లెదర్ పార్క్ స్వప్నం సాకారం అవుతున్నందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు.

# ఆలపాటిని గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిదీ

### పట్టభద్రులందరూ ఓటు వేసేలా అవగాహన పెంచండి

పెదకాకాని మేజర్ న్యూస్ : ఎమ్మెల్సీ ఎన్నికలు కూటమి ప్రభుత్వ పనితీరుకు గీటురాయి అని, మాజీ మంత్రి ఆలపాటి రాజాను అధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని మాజీ నీటి పారుదుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. సోమవారం పెదకాకాని మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికలపై విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర,




జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామ నాయకులు, ప్రజాప్ర పతినిధులు, పార్టీ అనుబంధ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## గౌడ గీత కార్మికుల వైన్ షాప్ లక్కీడ్రా వాయిదా.



**వినుకొండ మేజర్ న్యూస్**

వినుకొండ పట్టణ పరిధిలో గౌడ, గీత కార్మికులకు ఒక వైన్ షాపు ను కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం అందరికీ తెలిసిందే ఈ షాపు దరఖాస్తు రుసుం 2 లక్షలు రూపాయలుగా నిర్ణయించింది ఫిబ్రవరి 8 తారీకున దరఖాస్తు స్వీకరణ చివరి తేదీ గా ప్రకటించారు... దరఖాస్తు చేసుకున్న వారి పేర్లను ఫిబ్రవరి 10 తేదీ న లక్కీ డ్రా తీస్తామని అధికారులు ప్రకటించారు అలా ప్రకటించిన తారీకున ఉమ్మడి గుంటూరు – కృష్ణ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ అయిన నేపథ్యంలో, లక్కీ డ్రా ను తాత్కాలికంగా వాయిదా వేసినట్లు ఎక్సైజ్ సిఐ దేవర శ్రీనివాసరావు తెలిపారు.

### ఆలపాటికి 90 శాతానికి పైగా ఓట్లు పోలయ్యేలా, బాధ్యతతో పనిచేయండి : మాజీమంత్రి ప్రత్తిపాటి

**చిలకలూరిపేట మేజర్ న్యూస్**



ప్రతి పట్టభద్రుడిని వ్యక్తిగతంగా కలిసి రాష్ట్ర ఆర్థికస్థితి, కూటమి ప్రభుత్వ పనితీరు తెలియచేయండి. మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. సోమవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుత పెట్టుబడులసాధన, ఉపాధి కల్పన కోసం చంద్రబాబు అమలు చేస్తున్న పారిశ్రామిక విధానాలు, రాబోయే ఫలితాలు వివరించండి అన్నారు. పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో 90 శాతానికి పైగా ఓట్లు కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి పోలవ్వాలని, ప్రతి ఓటర్ ని వ్యక్తిగతంగా కలిసి, కూటమి ప్రభుత్వ పనితీరు శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు.

## హెూం మంత్రికి సన్మానం చేసిన బిజెపి నాయకులు

**వినుకొండ మేజర్ న్యూస్**

సోమవారం వినుకొండ పట్టణంలోని శాసనసభ్యులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ఇంటికి వచ్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హెూంశాఖ మంత్రివర్యులు వంగలపూడి అనిత నీ భారతీయ జనతా పార్టీ తరఫున శాలువాతో సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా బిజెపి జిల్లా సెక్రెటరీ మేడం రమేష్ వినుకొండ నియోజకవర్గ బిజెపి నాయకులు యార్లగడ్డ లెనిన్ కుమార్ పాల్గొన్నారు.



## ఉత్సాహభరితంగా సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు

**-తొలి మ్యాచ్ లో ఆంధ్ర - తెలంగాణ రాష్ట్రాల జట్టుపై కేరళ టీం విజయం**

**-ఉత్కంఠంగా సాగిన రెండో మ్యాచ్ లో కర్ణాటక జట్టుపై గెలిచిన తమిళనాడు జట్టు**

**మంగళగిరి, మేజర్ న్యూస్:**





నవులూరు లోని ఏసీఏ ఇంటర్నేషనల్ స్టేడియంలో ప్రతిష్టాత్మక ఐఏ అండ్ ఏడీ సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్ –2025 పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వర్సెస్ కేరళ, తమిళనాడు వర్సెస్ కర్ణాటక మధ్య రెండు మ్యాచ్ లు ఆద్యంతం ఆసక్తిగా జరిగాయి. ఐపీఎల్ తరహాలో క్రీడాకారులు తమ ప్రతిభాపాటవాలను మైదానంలో ప్రదర్శించారు. క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా పోటీల్లో పాల్గొనేందుకు రెండు ఏపీ, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తోన్న జట్లు, దాదాపు 80 మంది క్రీడాకారులు మంగళగిరి స్టేడియానికి చేరుకున్నారు. సోమవారం ఉదయం 9 గం.లకు ఆడిట్ జనరల్ కార్యాలయం సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్స్ భాస్కర్ కల్లూరు, కిషోర్ రెడ్డి, ఆర్. శ్యామ్, రాకేష్ నాయక్, ఎన్. నిఖిలలు జెండా ఊపి టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వాహకులు, విజయవాడ ఆడిట్ జనరల్ కార్యాలయం సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ భాస్కర్ కల్లూరి మాట్లాడుతూ నిరంతరం తమ పనిలో నిమగ్నమై ఉంటున్న ఉద్యోగులు ఈ క్రికెట్ పోటీలు ఆటవిడుపుగా ఉంటాయని తెలిపారు.. ఈ మ్యాచ్ ల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులకు రంజీ, ఐపీఎల్ వంటి టోర్నీల్లో పాల్గొనే అవకాశం దక్కుతుందన్నారు.

## శ్రీకృష్ణ బలరాములకు అభిషేక పూజలు

**తాడేపల్లి, మేజర్ న్యూస్:**



తాడేపల్లి హరే కృష్ణ గోకుల క్షేత్రంలో సోమవారం శ్రీకృష్ణ బలరాములకు అభిషేక పూజలు ఘనంగా నిర్వహిం చారు. హరినామ సంకీర్తనలతో శ్రీ కృష్ణ బలరాములకు పంచామృతాలతో, పంచ ద్రవ్యాలతో, ఏకాదశ ఫలరశా లతో, 108 కలశాలతో, రకరకాల పుష్పాలతో శ్రీకృష్ణ బలరాములకు అభిషేక పూజలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా హరే కృష్ణ గోకుల క్షేత్ర అధ్యక్షులు వంశీధర దాస మాట్లాడుతూ ఆ హరినామ సంకీర్తనతో మాత్రమే ఈ లోకానికి శుభం జరుగుతుందని, శ్రీకృష్ణ బలరాములే స్వయంగా నితాయి గౌరంగ రూపంలో ఈ భూమి మీద అవతరించి అందరికీ తెలియజేశారని చెప్పారు. కలియుగ ధర్మమైన హరే కృష్ణ జపాన్ని,హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే, హరే రామ హరే రామ రామ రామ హరే హరే చేయమని హరే కృష్ణ జప యజ్ఞాన్ని లోక కళ్యాణం కొరకు ప్రారంభించినట్లు తెలిపారు.

## సజ్జల రామకృష్ణారెడ్డి దళిత వ్యతిరేకి



మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్

**గుంటూరు మేజర్ న్యూస్ :** సజ్జల రామకృష్ణారెడ్డి దళిత వ్యతిరేకని మాజీ మంత్రి డొక్కా మాణిక్య ప్రసాద్ విమర్శించారు. సోమవారం గుంటూరు నగరంలోని అమరావతి బుక్ హౌస్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ వైసిపి నేత కనకారావు మాదిగ విలేకరుల సమావేశంలో నన్ను దూషిస్తూ మాట్లాడటం బాధాకరమన్నారు. కనకారావు మాదిగతో మాట్లాడించిం ది. ఆంధ్రా శశికళ అని స్పష్టం చేశారు.నీ అంతు చూస్తా అన్నట్లు హెచ్చరించడ%శీ% మంచి పద్ధతి కాదని హితవు పలికారు. వైసీపీలో కనకారావు మాదిగ దయనీయ స్థితి చూసి తనకు జాలి కలుగుతుందే తప్ప అతని పై నాకు ఎలాంటి టి కోపం లేదన్నారు. తాను పదవులు ఆశించి వైసీపీలో చేరలేదని ఆంధ్ర శశికళ, ఒక మాజీ మంత్రి, ఒక ఎంపీ ఆనాడు తనను బతిమాలి వైసీపీలోకి తీసుకు పోయిన విషయం కనకారావుకు తెలియదన్నారు. రాజకీయాలలో పదవులు ఉంటే ప్రజా సేవ చేయడానికి అవకాశం అధికారికంగా ఉంటుందని పదవులు ఆశించడంలో ఎటువంటి తప్పు లేదన్నారు. ఆంధ్ర శశికళ వంటి దుర్మార్గుడు రాజకీయాల్లో మరొకరు ఉండాలని తెలిపారు. నిజంగా జగన్ కు దళితుల పై ప్రేమ ఉంటే కనకారావు మాదిగ వర్గీకరణ పై జగన్‌తో పార్టీ వైఖరి చెప్పించాలని డిమాండ్ చేశారు. తనను గోడ మీది పిల్లిలాగా అభివర్ణించారని కానీ తాను గోడ మీద పులి లాగా రాజకీయాలు చేశానని ఆయన చెప్పారు. 2004వ సంవత్సరం నుండి తాను రాజకీయాల్లో ఉన్నానని, ఉమ్మడి రాష్ట్రానికి కేబినెట్ మంత్రిగా, ఎమ్మెల్సీ తదితర పదవులు నిర్వహించినా ఆత్మ గౌరవంతో ఎటువంటి అవినీతి లేకుండా తాను ప్రజా సేవ చేసిన విషయాలు కనకారావు తెలుసుకొని స్థాయి మరిచి మాట్లాడటం తగదన్నారు. పాప ప్రక్షాళన కోసమే వైసీపీ నుండి తాను టిడిపిలో చేరానని చెప్పారు. రాజకీయ పార్టీలో ఉన్నప్పుడు పదవులు ఆశించడం తప్పు కాదు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, మాదిగ జన సేవా సమితి నాయకులు చుండూరి జాషువ పాల్గొన్నారు.

# కాలేజీ రోజులు మధురాతి మధురం

### 25 ఏళ్ల తర్వాత అందరూ ఒక్కచోట చేరడం అభినందనీయం

- చలమయ్య కాలేజీ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో ఎమ్మెల్యే నసీర్
- చదువుకున్న కాలేజీకి చేయూతనందించాలని పిలుపు





**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

వెలకట్టలేని అమ్మ ప్రేమను, విద్య నేర్పిన చదువులమ్మ గుడిని జీవితంలో ఎన్నటికీ మర్చిపోకూడదని, 25 ఏళ్ల తర్వాత కూడా తాము చదువుకున్న విద్యాలయంలో సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహించడం అభినందనీయమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గుంటూరులోని చలమయ్య కాలేజీలో ఆదివారం సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ చదువు చెప్పిన విద్యాలయం అంటే అదొక గొప్ప అనుభూతి అని, కాలేజీతో ఉండే అనుబంధం విడదీయరానిదని చెప్పారు. చదువు నేర్పిన విద్యాలయానికి తమ వంతు సహాయ సహకారాలు అందించడం కన్నతల్లి రుణం తీర్చుకోవడంతో సమానమని తెలిపారు. విద్యార్థులు కాలేజీ జీవితాన్ని ఆనందంగా గడపడంతోపాటు తాము ఎదిగేందుకు నిచ్చెనగా ఉపయోగిం చుకోవాలని సూచించారు. ఇక్కడ ఎ ంతో నిబద్ధత, అంకిత భావంతో విద్య నేర్చుకున్న వారు జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకుంటారని తెలిపారు. ఇదే పాఠశాలలో, ఇదే తరగతి గదులతో ముడిపడి ఉన్న అనుబంధాలను మళ్లీ 25 ఏళ్ల తర్వాత ఒక్కసారి గుర్తు చేసుకుంటుంటే కలిగే అనుభూతి మాటలకందనిదని చెప్పారు. కాలేజీ అంటే కేవలం విద్య నేర్పే ఒక పాఠశాల కాదని, జీవితానికి మార్గం చూపించే ఒక మార్గదర్శి అని పేర్కొన్నారు. కాలేజీ తరగతి గదుల్లో చెప్పే ప్రతి పాఠం జీవితాలను శిల్పంగా మార్చే ఒక ఆయుధమని, దీనిని సద్వినియోగం చేసుకుంటే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని సూచించారు. కాలేజీ విద్యార్థిగా, ఇదే కాలేజీకి సేవ చేయాలనే సంకల్పంతో ప్రిన్సిపాల్‌ప్రిన్సిపాల్ గా వ్యవహరిస్తున్న శ్రీనివాసరావు, సెక్రటరీ, అండ్ సెక్రటరీ రామకృష్ణ ప్రభుకు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.

## మృతల కుటుంబాలకు తక్షణ సాయం అందించిన కలెక్టర్ అరుణ్ బాబు



**ముప్పాళ్ల, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నరసరావుపేట- సత్తెనపల్లి ప్రధాన రహదారి వద్ద నుండి బొల్లవరం వెళ్లే మార్గంలో మైనర్ కాలువలో ట్రాక్టర్ బోల్తా పడి మృతి చెందిన కుటుంబాలను కలెక్టర్ బాబు పరామర్శించారు. స్థానికులను, అధికారులను సంఘటన జరిగిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని తెలియజేసి ఒక్కో కుటుంబానికి రూ. 25 వేల చొప్పున తక్షణ సాయం గా నాలుగు కుటుంబాలకు లక్ష రూపాయల ను ఆయన అందించారు. కలెక్టర్ తో పాటు ఆర్డీవో రమణ కాంత్ రెడ్డి, తహసిల్దార్ భవాని శంకర్, ఎంపీడీవో పి జే విలియమ్స్, డిప్యూటీ తహసిల్దార్ లక్ష్మీప్రసాద్, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, రెవిన్యూ, ఇతర శాఖల సిబ్బంది ఉన్నారు.


## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది, అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో "నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను. ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం, 5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను, 8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్, 11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి, 13. బొల్లాపలి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు

పి. బాలు ( చిన కొండయ్య )
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777

జిల్లా ఇన్‌చార్జిలు : జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466

ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.

## నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

సూర్య www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. నరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

| | | |
|---|---|---|
| పి. బాలు ( చిన కొండయ్య ) బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777 | జి.శ్రీనివాసరావు గుంటూరు జిల్లా ఇన్‌చార్జి సెల్ : 9959426987 | షేక్ లాల్ అహ్మద్ పెదకాకాని రిపోర్టర్ సెల్ : 9676743627 |
| ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466 | జి.హిరణ్మాయి(కన్నల్) నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి జిల్లా క్రైమ్ రిపోర్టర్ | చెట్టిపోగు కాశి దాచేపల్లి రిపోర్టర్ సెల్ : 9963343327 |

| | | | |
|---|---|---|---|
| శేషగిరి రాజు మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 8341408201 | వై.ఏసుబాబు గురజాల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 9701250872 | బి.పూర్ణచంద్రరావు సత్తెనపల్లి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9866246951 | చెవుల రంగారావు మెడికల్ రిపోర్టర్, గుంటూరు సెల్ : 9490544635 |
| యం.కృష్ణ మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9393309149 | వి.రవికుమార్ తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 99083 38200 | డి. చైతన్య వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9381968453 | వి.లూథర్ నరసరావుపేట రిపోర్టర్ సెల్ : 7799382078 |
| జి.ఏలియా ముప్పాళ్ళ రిపోర్టర్ సెల్ : 9392231959 | బి.సాంబశివరావు రాజుపాలెం రిపోర్టర్ సెల్ : 9949382676 | రమేష్ దుగ్గిరాల రిపోర్టర్ సెల్ : 9866782780 | ఎస్.వెంకటేశ్వర్లు పొన్నూరు రిపోర్టర్ సెల్ : 9948175840 |
| కె.నాగరాజు రిపోర్టర్, గుంటూరు సెల్ : 7799881000 | డి.రమేష్ ఈపూరు రిపోర్టర్ సెల్ : 9110734898 | పి.లక్ష్మీనారాయణ నూజెండ్ల రిపోర్టర్ సెల్ : 9666474953 | ఎస్.కె. రవూఫ్ శావల్యాపురం రిపోర్టర్ సెల్ : 7989434737 |
| అక్కిరెడ్డి నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ సెల్ : 9849134987 | బి.గురవయ్య వినుకొండ క్రైం రిపోర్టర్ సెల్ : 9908340426 | వి.లక్ష్మీనారాయణ రెంటచింతల రిపోర్టర్ సెల్ : 8500079075 | పి.వెంకటేశ్వర్లు దుర్గి రిపోర్టర్ సెల్ : 8185815858 |
| టి.శ్రీకాంత్ వెల్దుర్తి రిపోర్టర్ సెల్ : 9912818723 | పి.మణికంఠ మాచర్లటౌన్ రిపోర్టర్ సెల్ : 7013169885 | ఎస్.డి.మహబూబ్ మాచర్ల క్రైం రిపోర్టర్ సెల్ : 9989124898 | ఎం.కోటేశ్వరరావు మాచవరం రిపోర్టర్ సెల్:6303775169 |
| డి.మల్లికార్జునరావు యడ్లపాడు రిపోర్టర్ సెల్ : 8309237441 | రమేష్ క్రోసూరు రిపోర్టర్ సెల్ : 9493148828 | ఎస్.విజయభాస్కర్ గుంటూరు రిపోర్టర్ సెల్ : 9440822538 | షేక్ నాగూర్ నకరికల్లు రిపోర్టర్ సెల్ : 98489 26300 |
| పి.ఆనంద్ వినుకొండ రూరల్ రిపోర్టర్ సెల్ : 8125125239 | నాగరాజు మంగళగిరి టౌన్ రిపోర్టర్ సెల్ : 9032258913 | రమేష్ నరసరావుపేట రూరల్ రిపోర్టర్ సెల్ : 7075942600 | "నేటి దినపత్రిక సూర్య" ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు. |